# లేడి - బోయవాడు

అనగనగా ఒకానొక అడవిలో ఒక చిన్న లేడి ఉండేది. దానికి తల్లిదండ్రులు లేని కారణమున చింతిస్తూ ఉండేది, అలా ఒంటరిగా పెరిగి పెద్దదయి ఆ అడవిలో విహరిస్తూ ఉండేది.

ఒకనాడు కొలనుకి పోయి దాహము తీర్చుకొనుచుండగా ఆ నీట్లో తన నీడను చూచి సంతసించింది, కాని మనస్సులో ఇలా అనుకుంది.

"నాకు యింత అందమయిన శరీరం ఉంది కాని నా ఒంటి మీద మచ్చలు ఎందుకున్నయో, మెలి దిరిగిన కొమ్ములు ఏమో ముచ్చటగా ఉన్నాయి, మరీ ఇంత సన్నని కాళ్ళు ఏమీ బాగాలేవు అని" నానా రకాలుగా అనుకుంది.

సరే తర్వాత రోజు పొద్దున్నే లేచి అరణ్యానికి పోయి పచ్చిక మేయుచుండగా వేటగాడు దానిని చూచి వేటాడ బోయాడు. అది చూచిన లేడి మహావేగముగా పరుగెత్తి పోవుచుండగా మార్గ మధ్యంలో వొక డొంకలో దాని కొమ్ములు చిక్కుకొని పోయినవి.

కాళ్ళ గిట్టలు నేలను తట్టి గిజాయించి పారిపోవాలని ప్రయత్నిస్తూ ఉపాయము తట్టక విచారిస్తూ కూర్చుంది. అంతలో బోయవాడు వచ్చి ఆ లేడిని పట్టుకొని త్రాళ్ళతో కట్టి తీసుకొనిపోయెను.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

## చూసారా పిల్లలూ మరి ఈ కథలోని నీతి ఏమిటి ?

సన్నని కాళ్ళు ప్రాణం కాపాడటానికి ప్రయత్నించగా
అందమయిన కొమ్ములు అపాయాన్ని సృష్టించాయి. కాబట్టి
మనల్ని, మన రూపాన్ని చూసుకుని ఎప్పుడూ అయ్యో
నాకు ఇది లేదే, నాకు అది లేదే అని అనుకోకూడదు.
అలాగే బాగా ఉన్నవి చూసి గర్వ పడకూడదు.

**Keywords: Jinka - Boyavaadu katha, Telugu lo chinna Kathalu, Telugu lo neeti kathalu, china pillala kadhalu, neeti vakyamulu**

www.maganti.org

Vamsi M Maganti

contact@maganti.org



PDF created with pdfFactory trial version www.pdffactory.com